www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 27 మార్చి 2024
5
కాకినాడ



అధికారంలో ఉంటే ఏమైనా చేస్తారా? : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కాకినాడ

అధికారంలో ఉంటే ఏమైనా చేస్తామనే రీతిలో వైసిపి నేతల పరిస్థితి ఉందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కో కన్వీనర్ పాండవుల దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. కాకినాడ శివాలయంలో అర్చకులపై వైసిపి నేత దౌర్జన్యానికి దిగటం, ఆలయ సిబ్బందిపై అసభ్య పదజాలంతో దూషించి, కాలితో తన్నడం దారుణమని, ఈ చర్యను డివైఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన నిందితుల్ని చంద్రరావును వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేవాదాయ అధికారులు సరిగ్గా స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. బాధితులకు, శివాలయ సిబ్బందికి డివైఎఫ్ఐ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు.

బరిలో గెలిచేదెవరు.?

- కీలకంగా మారిన కాకినాడ ఎంపీ స్థానం
- పిఠాపురంలో పవన్ పోటీతో ఆసక్తికరం
- వైసిపి, జనసేన మధ్య హోరాహోరీ పోరు



చలమలశెట్టి సునీల్
వైసిపి ఎంపీ అభ్యర్థి



తంగెళ్ల ఉదయ్‌భాస్కర్
జనసేన పార్టీ ఎంపీ అభ్యర్థి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కాకినాడ లోక్‌సభ స్థానం రాష్ట్రంలో కీలకంగా మారింది. ముఖ్యంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం అసెంబ్లీ స్థానం దీని పరిధిలోనే ఉండడం ఒక కారణమైతే, రాష్ట్రంలో జనసేన పోటీ చేస్తున్న రెండు స్థానాల్లో ఇదొక్కటి కావడం మరో కారణం. వీటితోపాటు ఇప్పటికే వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి పాలైన ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ నాలుగోసారి బరిలో ఉండడం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఈ నేపథ్యంలో వచ్చే సాధారణ ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు చుట్టూ ఆసక్తికరంగా రాజకీయాలు కనిపిస్తున్నాయి. అనేక మంది దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

సునీల్ సత్తా చాటుతారా.?

ఇప్పటికే మూడు ఎన్నికల్లో మూడు పార్టీల తరపున బరిలోకి దిగి మూడు దఫాలు ఓటమి చవిచూసిన సునీల్ ఈసారి గట్టెక్కాలని ఆయన గట్టిగానే ప్రయత్నం చేస్తున్నారు. అందుకు తగ్గట్టుగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ప్రచారాన్ని ముమ్మరం చేశారు. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఎలాగైనా ఈసారి గెలుపొంది తీరాలనే ఆకాంక్షతో పని చేసుకుంటున్నారు. 2014లో తొలిసారి పోటీ చేసిన వైసిపి నుంచి రెండోసారి బరిలోకి దిగుతున్నారు. ఒకసారి ఓటమి పాలైన పార్టీ తరపున రెండోసారి పోటీ చేయడం ఇదే మొదటిసారి కావడంతో ఈ ఎన్నికల్లో అవకాశాలు కలిసి వస్తాయని ఆయన అనుచరులు అంచనా వేస్తున్నారు. మరోవైపు సానుభూతి కూడా కలిసి వస్తుందని చెబుతున్నారు. అయితే అధికార వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థుల పనితీరును బట్టి ఎంపీ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని అసెంబ్లీ స్థానాల్లో వైసిపి అభ్యర్థులు ఎదురీదుతున్నారు. ఈ నేపథ్యంలో వాటిని అధిగమించడం ఎలా అనేది సునీల్ ముందున్న ప్రధాన కర్తవ్యంగా ఉంది. దీంతోపాటుగా వైసిపి సిట్టింగ్ ఎంఎల్‌ఎలు సహకరించకపోవడం కూడా ఒక కీలకాంశంగా ఉండబోతుంది. వారందరినీ ఎలా సమన్వయం చేస్తారనే దానిని బట్టి సునీల్ విజయ అవకాశాలు ఆధారపడి ఉంటాయి.

జనసేన సంగతి ఏంటి..?

మరోవైపు జనసేన అభ్యర్థిగా బరిలో ఉన్న తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్ స్థానికేతరుడు అనే అంశాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు వైసిపి తీవ్రంగానే ప్రయత్నిస్తుంది. ముఖ్యంగా ఉదయ్ శ్రీనివాస్ ఏడాది కాలంగా పిఠాపురం అసెంబ్లీ స్థానంపై దృష్టి పెట్టి పని చేస్తున్నారు. అయితే అనూహ్యంగా అక్కడ పవన్ కళ్యాణ్ తెరమీదకు రావడంతో ఉదయ్ కాకినాడ పార్లమెంటు సీటుకి పోటీ చేయాల్సి వస్తుంది. ఈ పార్లమెంటు పరిధిలో ఆయనకు పరిచయాలు తక్కువగా ఉండడం, ఉదయ్ పేరు కూడా పెద్దగా విని దాఖలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వాటన్నింటినీ అధిగమించి రాబోయే 45 రోజుల కాలంలో ఏ రకంగా ఆయన ప్రజల్లోకి చొచ్చుకు వెళ్తారనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా కొన్నిచోట్ల టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థులు కూడా ప్రచారంలో వెనుకబడి ఉన్నట్లుగా కనిపిస్తుంది. దీంతో ఆయా ప్రచార వ్యవహారాలకు పదును పెట్టి మరింత ముందుకు దూసుకువెళ్లేందుకు శ్రీనివాస్ ఏ విధంగా ప్రయత్నం చేస్తారు..? ఆయన వ్యూహాలు ఎలా పనిచేస్తాయనేది చూడాల్సివుంది. జనసేన గుర్తు కూడా కొత్తది కావడంతో అన్ని అసెంబ్లీ స్థానాల్లో ఏ మేరకు ప్రభావితం చేస్తుందన్నది కీలకాంశంగా ఉంది. గడచిన ఎన్నికల్లో అతి తక్కువ ఓట్లతో మూడో స్థానానికి పరిమితమైన పార్టీ ఈసారి పుంజుకుని మొదటి స్థానంలో నిలిచే విధంగా ఎలా ఎన్నికలకు వెళ్తుంది.? అందుకు టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థులు, నేతలు ఏ మేరకు సహకరిస్తారనే దానినిబట్టి కాకినాడ పార్లమెంటు నియోజకవర్గంలో ఫలితాలు ఉంటాయని అంతా భావిస్తున్నారు.

అభ్యర్థి మారతారా.?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్లమెంట్ బరిలో ఉదయ్ శ్రీనివాస్ పేరును ప్రకటించినప్పటికీ ఆయన గెలుపు అవకాశాలు తక్కువగా ఉంటాయని ఆ పార్టీ శ్రేణులు అంచనాలు వేస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో టిడిపి నుంచి సీటును ఆశించిన సానా సతీష్‌బాబు తన ప్రయత్నాన్ని ఇంకా కొనసాగిస్తున్నారు. ఈ తరుణంలో పవన్ కళ్యాణ్‌తో భేటీ అయిన సతీష్ బాబు జనసేన నుంచి తనకు అవకాశం ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దాంతో ఉదయ్ శ్రీనివాస్ కాకుండా జనసేన తరపున సతీష్ బాబు పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది.



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

తాగునీటి సమస్య రాకుండా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వేసవి తాగునీటి సరఫరా ప్రణాళికపై గ్రామీణ నీటి సరఫరా, మునిసిపల్, పంచాయతీ, ఇరిగేషన్, వ్యవసాయం, పొల్యూషన్, పబ్లిక్ హెల్త్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలోని మంచి నీటి చెరువులు, అందుబాటులో ఉన్న నీరు, రోజువారీ వినియోగం, భవిష్యత్ అవసరాలు, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎట్టిపరిస్థితుల్లోనూ తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. జిల్లాలో ప్రస్తుత అవసరాలకు ఇబ్బంది లేకుండా చూస్తూ కాంప్రెహెన్సివ్ ప్రొటెక్టెడ్ వాటర్ సప్లరు, పైప్‌లైన్ వాటర్ సప్లరు పథకాలకు సంబంధించిన 22 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తి స్థాయిలో నింపేలా కార్యాచరణ అమలుచేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ ఏప్రిల్ 10 నాటికి పూర్తి చేయాలని సూచించారు. కాలువల మూసివేతకు ముందు చెరువులను 100 శాతం నింపేందుకు ప్రత్యేకంగా నీటి కేటాయింపులు చేసేలా ఇరిగేషన్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మంచినీటి సరఫరా స్కీములకు వెంటనే విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలన్నారు. వివిధ పరిశ్రమల వ్యర్థ పదార్థాలు కాలువల్లోకి విడుదల చేయకుండా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు దృష్టిసారించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో తాగు నీటికి ఇబ్బంది లేకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలన్నారు. అలాగే చెరువుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్‌పి సిఇఒ ఎ.శ్రీరామ చంద్రమూర్తి, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ ఎం.శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఎస్ఇ జి.శ్రీనివాసరావు, కమిషనర్ జె.వెంకటరావు, వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్, డిపిఒ కె.భారతిసౌజన్య, ఎపిఇపిడిసిఎల్ ఇఇ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆదిత్యలో అలుమినీ ఇంటరాక్షన్ ప్రోగ్రాం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఇసిఇ విభాగం ఆధ్వర్యంలో 'ఇండస్ట్రీ ఇండస్డ్ సాఫ్ట్ స్కిల్స్ ఫర్ టెకిస్' అంశంపై అలుమ్ని ఇంటరాక్షన్ ప్రోగ్రాం జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆదిత్య పూర్వ విద్యార్థి ఎల్‌టిఐ మైండ్ ట్రీకి చెందిన హాజియాలి షేక్ సాఫ్ట్ స్కిల్స్, ఇనిషియేటివ్, టీం వర్క్ ఎథిక్స్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఉద్యోగాల్లో ఎదుగుదలకు అవి ముఖ్యమని, జీవితాలని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తాయన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ మేడపాటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి ఇంటరాక్షన్స్ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ డాక్టర్ జి.సురేష్, డీన్ ప్రొఫెసర్ వి.సత్యనారాయణ, ఇసిఇ విభాగం అధిపతి డాక్టర్ ఎన్.రాధ, డాక్టర్ కర్ణ విష్ణువర్ధన్‌రెడ్డి, అలుమ్ని కో-ఆర్డినేటర్ అసోసియేట్ ప్రొఫెసర్ పి.బుజ్జి బాబు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకారం అవసరం

ప్రజాశక్తి - పిఠాపురం



కేంద్ర పోలీసుల బలగాల ఫ్లాగ్ మార్చ్

రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని సిఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చిత్రాడ గ్రామంలో సిఐఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల కోడ్‌పై ప్రజలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ మురళీమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల నిర్వహణకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ స్టేషన్ల వద్ద ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఎంసిసి కన్వీనర్, ఎంపిడిఒ జి.ఉషారాణి అన్నారు. మంగళవారం ఆమె మండల పరిధిలోని వాలు తిమ్మాపురం, కొండపల్లి, ఆనూరు, చిన్న బ్రహ్మదేవం గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్‌లకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్తు, ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏ గ్రామంలోనూ రాజకీయ పార్టీల, నాయకుల స్టిక్కర్లు పోస్టర్లు ఉంటే తొలగించాలన్నారు. పోలింగ్ బూత్‌లకు సంబంధించి ఆమె పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శులు వరసాల శ్రీనివాస్, త్సలికి దొరబాబు, శ్యామల, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోనేటి రాజు

రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి రాజు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచినా నేటికీ రజకులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, చాలా వెనకబడి ఉన్నారన్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా రజకుల అభివృద్ధి చెందడం లేదన్నారు. వృత్తి నిర్వహణలో యంత్రాలు ప్రవేశించడం వల్ల ఉపాధికి గండి పడిందని అన్నారు. రజక వృత్తిదారులకు స్టీమ్ ఐరన్ ఇస్త్రీ చేసేందుకు 250 యూనిట్లు ఉచిత కరెంటు ఇవ్వాలని, అర్బన్ కేంద్రాల్లో మోడ్రన్ ధోబి గార్ట్స్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ సంస్థలు. దేవస్థానాల్లో ఉన్న రజక వృత్తి ఉపాధిని రజక కుటుంబాల్లో ఉన్న యువతి యువకులకు కల్పించాలని రాజు డిమాండ్ చేశారు. రజక వృత్తి చెరువులు, కుంటల స్థలాలపై రజకులకే పూర్తి హక్కు కల్పించాలని, 50 సంవత్సరాల పూర్తయిన రజకులకు వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కె.మాణిక్యం, కె.త్రిమూర్తులు, వి.రాజు, ఎస్. రాజేష్, సిహెచ్.శ్రీను, గంగాధర్ రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా మొయ్యేటి

ప్రజాశక్తి - ఏలేశ్వరం



జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షునిగా ప్రత్తిపాడు మండలం పోతులూరికి చెందిన మొయ్యేటి సూర్య ప్రకాశరావు నియమి తులయ్యారు. ఈమేరకు రాష్ట్ర చైర్మన్ సాకే శంకర్ నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ద్వారానే విభజన హామీలు అమలౌతాయని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీల రక్షణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కమ్యూనిస్టులతో కలిసి సెక్యులరిజం కాపాడేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తనకు ఈ పార్టీ లభించడానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సత్యదేవుని ఆదాయం రూ.1.01 కోట్లు



హుండీల ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి హుండీల లెక్కింపు ద్వారా రూ.1,01,55,528ల ఆదాయం లభించింది. మంగళవారం కొండపైన దేవస్థానం ఇఒ కె.రామచంద్ర మోహన్, చైర్మన్ ఐవి.రోహిత్‌ల సమక్షంలో అధికారులు 20 రోజులపాటు వివిధ హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుతోపాటుగా 12 గ్రాముల బంగారం, 528 గ్రాములు వెండి, వివిధ దేశాల చెందిన కరెన్సీ లభించినట్లు దేవస్థానం ఎకౌంట్ విభాగం పర్యవేక్షణ అధికారి అనకాపల్లి ప్రసాదు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, పాలకమండలి సభ్యులు, సేవకులు పాల్గొన్నారు.

95 దరఖాస్తులకు అనుమతుల మంజూరు

- రూ.56.95 లక్షల విలువైన ఐటమ్స్ సీజ్
- జిల్లా ఎన్నికల అధికారి కృతికా శుక్లా వెల్లడి

ప్రజాశక్తి - కాకినాడ

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఇప్పటివరకు ఎన్నికలకు సంబంధించి వివిధ రకాల అనుమతులు కొరకు 161 దరఖాస్తులు రాగా అందులో 95 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటనను విడుదల చేశారు. మొత్తంగా వచ్చిన దరఖాస్తుల్లో 23 దరఖాస్తులను తిరస్కరించగా, 24 ప్రోగ్రస్‌లో ఉండగా, మరో 19 ధరకాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. జిల్లాలో 56.95 లక్షల విలువైన ఐటమ్స్‌ను సీజ్ చేయడం జరిగిందని, అందులో రూ.33 వేల నగదు, రూ.44.16 లక్షల విలువైన లిక్కర్, ఇతర ఐటమ్స్ రూ.5.95 లక్షల విలువైన వస్తువులను సీజ్ చేశామన్నారు. ఇందులో పోలీస్ శాఖ ద్వారా రూ.5.95 లక్షలు, స్టేట్ గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్, కమర్షియల్ టాక్స్ ద్వారా రూ.10.41 లక్షలు, ఇతర సంస్థల ద్వారా రూ.40.89 లక్షలు విలువైన వస్తువులు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పబ్లిక్ ఆస్తుల వద్ద రాజకీయ ప్రకటనలకు సంబంధించిన ఫొటోలతో కూడిన పోస్టర్లు, బ్యానెర్లు, హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 31 వేల 664 తొలగించడం జరిగిందని, అదేవిధంగా ప్రయివేట్ ప్రదేశాల్లో ఉన్న వాల్ రైటింగ్లు, పోస్టర్లు, బ్యానెర్లు, హోర్డింగ్లు, జెండాలు వంటివి మొత్తం 10 వేల 909 తొలగించడం జరిగిందన్నారు. జిల్లాలో సి విజిల్ యాప్ ద్వారా 140 ఫిర్యాదులు అందాయని, వివిధ కారణాల చేత సక్రమంగా లేకోవడంతో 85 ఫిర్యాదులు డ్రాప్ చేయడం జరిగిందన్నారు. అందులో 41 ఫిర్యాదులు డిఎస్‌షి పరీక్ష వాయిదా వేయాలని వచ్చాయని, వాటిని డ్రాప్ చేయడం జరిగిందని మిగిలిన 55 ఫిర్యాదులను ఆర్‌ఒలు పరిష్కరించడం జరిగిందన్నారు. గడిచిన 24 గంటలలో జిల్లాలో ఎక్సైజ్, ఎస్ఇబి శాఖల ద్వారా 16 ఆకస్మిక తనిఖీలు నిర్వహించి 357.7 లీటర్ల అక్రమ మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని, 16 కేసులు బుక్ చేసి 13 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 324 ఆయుధాలకు పర్మిషన్లు ఉండగా అందులో 265 ఆయుధాలు డిపాజిట్ చేశారని, 59 ఎస్సెన్షియల్ సర్వీసులకు మినహాయింపు ఇచ్చామన్నారు. 23 ఎఫ్ఎస్‌టి బృందాలు, 3 అంతర రాష్ట్ర, 5 అంతర జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

సీటు రాకపోయినా నిరాశ లేదు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్



టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా కాకినాడ పార్లమెంటు నియోజకవర్గ టిక్కెట్టును ఆశించానని, అయితే తనకు రాలేదని సామిజికవేత్త సానా సతీష్‌కుమార్ అన్నారు. అయినా తనకు నిరాశ లేదని, కూటమి అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని సానా సతీష్‌కుమార్ అన్నారు. మంగళవారం రూరల్ మండలం కొప్పవరం గ్రామంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చిన తనకు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు మరింతగా సేవ చేయాలని భావించానని అన్నారు. అందుకే రాజకీయ పార్టీలో చేరానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే కాకినాడ పార్లమెంటు స్థానానికి పోటీ చేయాలనే ఆలోచన వచ్చిందన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థిగా పోటీ చేయాలని ప్రయత్నించానని, అయితే కూటమిలో పార్టీల నిర్ణయం మేరకు తనకు టిక్కెట్టు దక్కలేదన్నారు. అయినా తనకు నిరాశ లేదని, కూటమి అభ్యర్థుల విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్ ఓటమి లక్ష్యంగా కూటమి గెలుపే తన కర్తవ్యంగా పనిచేస్తానని ఆయన వెల్లడించారు.

1 నుంచి పలు రైళ్లు రద్దు

ప్రజాశక్తి - సామర్లకోట

ఏప్రియల్ ఒకటో తేదీ నుంచి 28వ తేదీ వరకు విశాఖపట్నం-మచిలీపట్నం, గుంటూరు-విశాఖపట్నం మధ్య రాకపోకలు సాగించే నాలుగు రైళ్ళను రద్దు చేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మందర్ ఉపకార్ ఒక ప్రకటన విడుదల చేశారు. విజయవాడ డివిజన్ పరిధిలో మరమ్మతుల కారణంగా నాలుగు రైళ్లతోపాటు, మరో ఎనిమిది రైళ్లను రామవరప్పాడు-విజయవాడ మధ్య రాకపోకలు పాక్షికంగా రద్దుచేసినట్లు తెలిపారు. పాక్షికంగా రద్దు చేసిన వాటిలో మచిలీపట్నం-విజయవాడ, విజయవాడ -మచిలీపట్నం, నర్సాపూర్-విజయవాడ, విజయవాడ-నర్సాపూర్, విజయవాడ-భీమవరం జంక్షన్ల మధ్య 8 ఎనిమిది రైళ్ళను పాక్షికంగా రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే 11 రైళ్లను ఎర్నాకులం- పాట్నా, భావనగర్-కాకినాడ పోర్ట్, బెంగళూరు- గౌహతి, చత్రపతి శివాజీ భువనేశ్వర్, ధన్బాద్ అల్పూజ, టాటా యశ్వంత్పూర్, జెసిద్ తాంబరం, హాటియా ఎర్నాకులం జంక్షన్ ఎక్స్‌ప్రెస్ రైలు, ఏలూరు తాడేపల్లిగూడెం మీదుగా దారి మళ్లిస్తున్నట్లు తెలిపారు. కావున రైల్వే ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి రైల్వే శాఖకు సహకరించాలని కోరారు. ఇతర సందేహాలకు రైల్వే శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.

కార్టూన్ 'నిజం'



పేదల ఆస్తులకు రక్షణ కరువు: వర్మ

ప్రజాశక్తి - పిఠాపురం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ వర్మ

జగన్ పాలనలో బడుగు, బలహీన వర్గాల ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్ఎస్.వర్మ దుయ్యబట్టారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కడపలో వైసిపి నేతలు చేసిన భూకబ్జా వల్ల ఒక నిండు కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్నారు. జగన్ సొంత జిల్లాలోనే పేదల భూములను లాగేసుకుంటుంటే ఇక రాష్ట్రంలో మిగతా చోట్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అధికారం ఉందని చెప్పి వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుని రికార్డులను తారుమారు చేస్తున్నారని విమర్శించారు. సొంత భూమిని కోల్పోయాం, ప్రభుత్వం న్యాయం చేయలేదనే ఆవేదనతో ఆ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఇప్పటికైనా నిందుతులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన భూమి తిరిగి అప్పగించి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాలు వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రామారావు, గోపాల కృష్ణ, శ్రీను, అబ్బులు, రవి పాల్గొన్నారు.

విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిపై అవగాహన



సదస్సులో మాట్లాడుతున్న రామకృష్ణ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో థర్మల్ పవన్ ప్లాంట్- స్విచ్ గేర్ డిస్ట్రిబ్యూషన్' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ సదస్సులో రామగుండం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ సీనియర్ మేనేజర్ కె.రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. సిస్టమ్ మార్పిడి సామర్థ్యాన్ని పెంచడానికి అత్యున్నత లక్ష్యం సాంప్రదాయేతరంగా ఈ రంగాన్ని అభివృద్ధి చేయాల్సివుందన్నారు. విభాగాధిపతి డాక్టర్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి విద్యుత్ రంగ పరిశ్రమ యొక్క ప్రాముఖ్యత పెరిగిందన్నారు. అందుకనుగుణంగా పరిశోధనలు అవసరమని వివరించారు. విద్యుత్ రంగ ప్రాజెక్టును మరింతగా అభివృద్ధి చేసేందుకు దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిల్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంక్రీట్ నిర్మాణం వల్లే ఇక్కట్లు

ప్రజాశక్తి - తాళ్లరేవు



తమ గోడును వెల్లబోస్తున్న రైతులు

గొర్రిపూడి ఎత్తిపోతల పథకం నుంచి చొల్లంగి గ్రామానికి వచ్చే పంట కాలువకు రెండు వైపులా కాంక్రీట్ నిర్మాణం చేపట్టడం ఇక్కట్లను ఎదుర్కొంటున్నామని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం చొల్లంగిలో కాంక్రీట్ నిర్మాణం చేసిన పంట కాలువ వద్ద రైతులు స్వర్ణ వీర్రాజు, నిమ్మగడ్డ శ్రీనివాస్, కట్టిమేను నూకరాజు, అంకన శ్రీను, చొల్లంగి ఉపసర్పంచ్ స్వర్ణ విలేకరులతో మాట్లాడారు. చొల్లంగి ఎత్తి పోతల పథకం పంట కాలువ కింద సుమారు 450 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. ప్రస్తుతం అరాకొరగా వస్తున్న సాగునీటితో 250 ఎకరాలు మాత్రమే సాగౌతుందన్నారు. మిగిలిన పంట పొలాలకు సాగు నీరు అందక బీడు భూములుగా వదిలేశామని వాపోయారు. పదేళ్ల కితం గొర్రిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు శివారు భూములకు సైతం చక్కగా వచ్చేదని తెలిపారు. టిడిపి పాలనలో రైతులను సంప్రదించకుండా కాలువకు ఇరుపక్కల కాంక్రీట్ నిర్మాణం చేపటారని, దీనివల్ల సాగునీరు పారకపో వడంతో చివారు భూములకు నీరు రావడం లేదన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కాంక్రీట్ నిర్మాణాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు.

నేరాలు ఘోరాలు

గోదావరిలో మునిగి యువకుని మృతి

ప్రజాశక్తి - సీతానగరం

గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ మునిగిపోవడంతో యువకుడు మృతి చెందారు. మంగళవారం రఘుదేవపురం వడ్డీలపేటలో ఈ ఘటన చోటు చేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లా పోలవరం గ్రామానికి చెందిన గోపాల శివశంకర్ (21) తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం రఘుదేవపురంలో వడ్డీలపేటలో బంధువులు ఇంటికి వచ్చాడు. మంగళవారం మధ్యాహ్నం భోజనం అనంతరం ముగ్గురు స్నేహితులతో కలసి ముగ్గుల్ల గోదావరి రేవుకి స్నానానికి వెళ్లారు. స్నానం చేస్తూ శివ శంకర్ ప్రమాదవశాత్తూ గోదావరిలో మునిగి మృతి చెందాడు. సమాచారం అందుకున్న సీతానగరం ఎస్ఐ రామకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మిల్క్ డెయిరీలో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

నగరంలోని లక్ష్మీ గణేష్ మిల్క్ డెయిరీలో విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల నమూనాలను సేకరించారు. ధ్రువీకరించని కాటా, ప్యాకింగ్ లైసెన్స్ లేకపోవుడం, పెరుగు బకెట్లపై సంరక్షణ వివరాలు లేకపోవడంతో లీగల్ మెట్రాలజీ అధికారులు 3 కేసులు నమోదు చేశారు. 4 డొమెస్టిక్ సిలిండర్లను గుర్తించి 6ఎ కేసు నమోదు చేశారు. రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి కెవిఎస్‌వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ నెయ్యి, నూనె మొదలనవి అనుమతులు లేకుండా తయారు చేసినా, అమ్మకాలు నిర్వహించినా చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖిల్లో విజిలెన్స్ అధికారులు ముత్యాలు నాయుడు, నాగ వెంకట రాజు, జగన్నాధరెడ్డి, మహేష్, నవీన్ కుమార్, లీగల్ మెట్రాలజీ అధికారి బాలాజీ, ఫుడ్ సేఫ్టీ అధికారి రత్తయ్య, జీవానందం, శివ పాల్గొన్నారు .

రూ.4 లక్షలు స్వాధీనం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని జగన్నాథపురం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద తనిఖీల్లో భాగంగా కారులో తరలిస్తున్న రూ.4 లక్షలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎటువంటి ఆధారాలు చూపని కారణంగా నగదును సీజ్ చేశామని ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

11 మందిపై బైండోవర్ కేసుల నమోదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం డివిజన్ పరిధిలోని 11 మందిపై బైండోవర్ కేసులు నమోదయ్యాయని ఆర్‌డిఒ సుధాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వారి నుంచి ఒక్కొక్కరి నుంచి రూ.5 లక్షల చొప్పున వ్యక్తిగత పూచి కత్తులు తీసుకున్నామని వెల్లడించారు. రామచంద్రపురం సిఐ పి.దొరరాజు మాట్లాడుతూ ఎన్నికల్లో ఏ విధమైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడమని వాటిని ఉల్లంఘించిన వారు రూ.5 లక్షల సొమ్ము చెల్లించవలసి వస్తుందన్నారు.

50 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని లంక పరివాహక గ్రామాలలో నాటు సారాను నిర్మూలించేందుకు ఎస్ఐ ఎస్.శ్రీనివాసు దాడులు నిర్వహించారు. మంగళవారం వెలిచేరు, యుజి పాలెం శివారున నాటు సారాను తరలించేందుకు సిద్ధంగా ఉంచిన 50 లీటర్ల నాటు సారాను స్వాధీన చేసుకున్నారు. ఈ దాడిలో నిందితుడు దుర్గారావు పరారయ్యాడని,త్వరలోనే పట్టుకుని అరెస్టు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలన్నీ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాటించాలని ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో పోలీస్ అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎఇఆర్‌ఒలు, సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు సంబంధించి ప్రతి దానికి ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఇంటింటి ప్రచారానికి సైతం అనుమతి ఉండాలన్నారు. ఏ రోజు ఏ వీధి, ఏ ప్రాంతంలో ఎంతసేపు ప్రచారం నిర్వహించేది 48 గంటల ముందు తెలియజేసి అనుమతి పొందాలన్నారు. ఒక ప్రాంతంలో అనుమతి తీసుకుని మరో ప్రాంతంలో ప్రచారం నిర్వహించ రాదన్నారు. ఫ్లెక్సీలకు సంబంధించి ధరలు అధికారులు నిర్ణయించిన దానినే అనుమతిస్తారన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌పి పి.లతా కుమారి, సిఐ రవికుమార్, ఎస్ఐ వి.సురేష్, పెద్దాపురం, సామర్లకోట తహశీల్దార్లు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు గవరసాన సూరిబాబు, రంది సత్యనారాయణ, అల్లు ప్రసాద్, నీలపాల సూరిబాబు, డి.క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

సైన్స్ పరీక్షకు 110 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - సామర్లకోట

10వ తరగతి బయోలాజికల్ సైన్స్ పరీక్షకు మంగళవారం సామర్లకోట మండల పరిధిలో 1902 మంది విద్యార్థులకు గాను 1792 మంది హాజరు కాగా 110 మంది విద్యార్థులు హాజరు కాలేనట్లు ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య చెప్పారు.

వైసిపిలో చేరిన చిన్నయ్య దొర

ప్రజాశక్తి - సామర్లకోట

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మున్సిపల్ కౌన్సిలర్ చాంబర్ మాజీ చైర్మన్, జైభారత్ నేషనల్ పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర వైసిపిలో చేరారు. వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం తాడేపల్లిలోని సిఎం జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు జగన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి పాల్గొన్నారు.



చిన్నయ్య దొరకు కండువ వేస్తున్న సిఎం జగన్

నగదు పరిమితి రూ.50 వేలు మాత్రమే

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల నేపథ్యంలో ఏ ఒక్కరూ రూ.50 వేలకు మించి నగదు కలిగి ఉండరాదని కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జె.వెంకటరావు స్పష్టం చేశారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ఎన్నికల ప్రవర్తన నియమావళిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించిన నగదుకు తగిన ఆధారాలు చూపించకపోతే ఆ సొమ్మును స్వాధీనం చేసుకుం టామని చెప్పారు. కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలకు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని ఆయన కోరారు. అప్పుడే ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించే వీలుంటుం దన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తగిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు రావూరి వెంకటేశ్వరరావు, తుమ్మల రమేష్, అప్పారావు, డిటి సీతాప తిరావు, డిసిపి హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిటి ఆర్ఒ వెంకటరావు

టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా ఏసుదాసు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ టిడిపి సీనియర్ నాయకులు, కాపు జెఎసి రాష్ట్ర కన్వీనర్ వాసిరెడ్డి ఏసుదాసు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులయ్యారు. మంగళవారం ఈ సందర్భంగా స్థానిక రమణయ్య పేటలోని వాసిరెడ్డి ఏసుదాసు నివాసంలో టిడిపి, జనసేన బృందం విజయ్‌కృష్ణ రంగారావు, రూరల్ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ, సానా సతీష్‌-బాబు, గుణ్ణం చంద్రమౌళి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జనసేన గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాకు సముచితమైన స్థానం కల్పించారని, ఆయన ఆదేశాలతో రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీల అభ్యర్థులను గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.



ఏసుదాసును అభినందిస్తున్న టిడిపి, జనసేన నాయకులు

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపన

గండేపల్లి: మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో నేడు లక్ష్మీ గణపతి సరస్వతుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందని సొసైటీ మాజీ అధ్యక్షులు మేడిపోయిన గోవిందరాజులు తెలిపారు. మంగళవారం ఇందుకు సంబంధించిన పూజా కార్యక్రమాలు మేడిబోయిన వీరవెంకట సత్యనారాయణ, శివరామకృష్ణ, గంగాధర్, రంగా ప్రకాష్‌ల దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. పూజా కార్యక్రమాలను సుబ్రహ్మణ్య శర్మ, రఘురాం శర్మ చేపట్టారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ లక్ష్మీ గణపతి సరస్వతుల విగ్రహ ప్రతిష్టాపన భక్తుల నడుమ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

In the Court of Hon'ble IV Addl. Junior Civil Judge, Kakinada
O.S. No. 464/2023

Between:
Koppula Veerababu ...*Plaintiff*
AND
Peddimudi Gani Lakshmi ...*Defendant*

To:
Defendant:
Peddimudi Gani Lakshmi, W/o. Nookaraju, R/o. D.No. 3-51/A, Near Sachivalayam, Vakatippa, U.Kothapalli (M), Kakinada District.

Please take notice that the above suit filed by Plaintiff against you stands posted **to 22-04-2024** for your appearance in person or through your counsel **at 10.30 a.m.** before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.
//By Order of the Hon'ble Court//
S.MURTUJA
Advocate, Kakinada
Cell: 9652538888

ఇంటింటా ప్రచారంలో పార్టీల నేతలు

ప్రజాశక్తి - యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వివిధ నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు, వివిధ పార్టీల నాయకులు, శ్రేణులు ఇంటింటా ప్రచారంలో మునిగిపోయారు. మంగళవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో టిడిపి, జనసేన, వైసిపి అభ్యర్థులు, నాయకులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగించారు. **తాళ్లరేవు** గాడిమొగ పంచాయతీ పెదవలసలలో టిడిపి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి అభ్యర్థులు దాట్ల దాట్ల సుబ్బరాజు, గంటి హరీష్ బాలయోగిలకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొన్నమండ రామలక్ష్మి, వాడ్రేవు వీరబాబు, ధూళిపూడి బాబి, లంకే నూకరాజు, తదితరులు పాల్గొన్నారు. **పెద్దాపురం** మండలంలోని జి.రాగంపేటలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సమక్షంలో పలువురు టిడిపిలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జలదాని సుబ్రహ్మణ్యం, దోసర్లపూడి ఏసుబాబు, మండిపూడి ఏసుబాబు, బొడ్డు వెంకన్న, జాగారపు గంగారావు, సిరపరపు తాతారావు పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక 24వ డివిజన్‌లో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వనమాడి కొండడబాబు గడప గడపకూ సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, నాయకులు పాలిక నాని, పెదపూడి కుమార్, మేడిశెట్టి చిన్ని, కండివిల్లి సుశీల, పాల్గొన్నారు. **సామర్లకోట** మండలంలోని జి.కొత్తూరు గ్రామంలో టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన ఇన్‌ఛార్జ్ తుమ్మల బాబు, బిజెపి ఇన్‌ఛార్జ్ విత్తనాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకుర్తి శ్రీనుబాబు, తోటకూర శ్రీనివాస్, గొల్లపల్లి సర్వేశ్వరరావు, గోలి తమ్మిరాజు, జానా వెంకట్రావు పాల్గొన్నారు. **గండేపల్లి** మండలంలోని బొర్రంపాలెం, ఎన్‌టి.రాజాపురం, మల్లేపల్లి గ్రామాల్లో టిడిపి జగ్గంపేట నియోజకవర్గ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జడ్‌పిటిసి సబ్యులు బాబ్జి, పరిమి బాబు, దిడ్డి చిన్నశ్రీను, కాటేపల్లి భద్రం, కందుల చిట్టిబాబు, కోర్పు లచ్చయ్యదొర, కోర్పు సాయితేజ, అడబాల భాస్కర్‌రావు పాల్గొన్నారు. **కిర్లంపూడి** మండలంలోని వేలంక గ్రామంలో టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ గెలుపు కోసం ఆయన కుమార్తె తోట సునీత ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సామర్లకోటలో ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
AACF No. 125 of 2023

Between:
M/s. Sri Suryachandra Chits (P) Ltd., Regd. Office 1-4-116A/1, Main Road, Pithapuram, reptd. by Forman Cum Director L.V.Dora ...*Disputant*
AND
Katta Yedukondalu and Others ...*Opponents*

Opp. No-1: Katta Yedukondalu, S/o. Gangarao, age 58 yrs, Asst. Reserve Sub-Inspector, ID 1482, Head Quarters, DPD, Amalapuram.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 3,16,000/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 02-04-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. పై నెంబరు డిస్ప్యూట్‌లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజున అనగా **ది. 02-04-2024 ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Ordered of
Deputy Registrar of Chits
KAKINADA

In the Court of Hon'ble IV Addl. Junior Civil Judge, Kakinada
I.A. No. 297/2023 in
O.S. No. 464/2023

Between:
Koppula Veerababu ...*Petitioner/ Plaintiff*
AND
Peddimudi Gani Lakshmi ...*Respondent/ Defendant*

To:
Respondent:
Peddimudi Gani Lakshmi, W/o. Nookaraju, R/o. D.No. 3-51/A, Near Sachivalayam, Vakatippa, U.Kothapalli (M), Kakinada District.

Please take notice that the above interloculatory Application filed by Petitioner/ Plaintiff against you stands posted **to 22-04-2024** for your appearance in person or through your counsel **at 10.30 a.m.** before the above Hon'ble Court. Failing which the matter shall be decided by the Hon'ble Court in your absence as per law.
//By Order of the Hon'ble Court//
S.MURTUJA
Advocate, Kakinada
Cell: 9652538888



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రతిపక్షాల రాద్ధాంతం తగదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

చొల్లంగిలోని సాల్ట్ భూములపై ప్రతిపక్షాల అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని వైసిపి నాయకులు అన్నారు. మంగళవారం చొల్లంగిలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వైసిపి నాయకులు బూరెల వెంకటరాజు, మాజీ సర్పంచ్ మాసా శ్రీను, గ్రామ కన్వీనర్ వరిపల్లి శివాజీగణేష్ మాట్లాడారు. చొల్లంగి గ్రామ అభివృద్ధి ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ ఆధ్వర్యంలోనే జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో లబ్ధిపొందేందుకే ప్రతిపక్షాలు సాల్ట్ భూముల వ్యవహారంపై లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయని దుయ్యబట్టారు. గ్రామంలో 250 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యాయని, వాటిలో 200 మందికి స్థానికంగానే ఇచ్చారని తెలిపారు. మిగిలిన 50 మందికి ఇతర గ్రామంలో ఇచ్చారని తెలిపారు. అయితే ప్రభుత్వం సేకరించిన సాల్ట్ భూముల్లో పట్టాలు ఇవ్వాలని కోరుతున్న స్థానికుల డిమాండ్‌ను ఎంఎల్ఎ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించారని, అయితే ఎన్నికల కోడ్ రావడంతో ఆ ప్రక్రియ నిలిచిందని వివరించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎంఎల్ఎ పట్ల వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ స్వర్ణ, వైసిపి నాయకులు కేబుల్ శ్రీను, వారా సూర్యకుమారి, మేడిశెట్టి నూకరాజు, స్వర్ణ వీర్రాజు పాల్గొన్నారు.

అతిక్రమిస్తే చర్యలు తప్పవు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ కిషోర్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఎన్నికల నియామవళిని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆర్‌డిఒ, రూరల్ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఇట్ల కిషోర్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉందని చెప్పారు. ప్రచారంలో ఉన్నటువంటి రాజకీయ పార్టీలు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి కార్యకలాపాలు నిర్వహించుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలకు సంబంధించి సంబంధిత రిటర్నింగ్ అధికారి నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఇంటింటి ప్రచారానికి కూడా తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. రాజకీయ పార్టీలు దరఖాస్తు చేసిన 48 గంటలలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలిపారు. డిఎస్‌పి డాక్టర్ కె.హనుమంతరావు మాట్లాడుతూ ప్రచారంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రచారం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పంతం నానాజీ, రావూరి వెంకటేశ్వరరావు, గదుల సాయిబాబా, కె.కృష్ణమూర్తి,. ఎస్.అప్పారావు, విజయ రామయ్య, నాగేశ్వరరావు, టి.రామ్మూర్తి, అధికారులు పాల్గొన్నారు.

లింక్ దస్తావేజు పోయినది

నా క్లయింటు రాజమండ్రి, డో.నెం. 54-8-9, ఎ.వి.ఎ.రోడ్డు, అద్దేపల్లి కాలనీ కాపురస్తులు కూసు రామకృష్ణ, S/o. కూసు రామస్వామి ఇచ్చిన సంజాయిషీ ప్రకారం,

నా క్లయింటు యొక్క **10064/1985, Dt. 4-12-1985,** రాజమండ్రి సబ్ రిజిస్ట్రర్ నెంబరు గల లింక్ దస్తావేజు నా క్లయింటు రాజమండ్రి కోటిపల్లి బస్టాండ్ వద్ద జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక పై నెంబరు దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవల సిందిగా కోరుచున్నాము.

కె.జగదీష్‌కుమార్, అడ్వకేట్
డో.నెం. 12-3-32/1ఎ, ఆర్యాపురం
రాజమండ్రి, సెల్: 9446670329

తనిఖీ చేపట్టిన ఫ్లయింగ్ స్క్వాడ్



వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారి

ప్రజాశక్తి - కిర్లంపూడి

ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఎన్నికల కమిషన్ అధికారులు వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా పెట్టారు. దీనిలో భాగంగా కిర్లంపూడి - ప్రత్తిపాడు ప్రధాన రహదారిపై ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ జి.రామతులసి, ఇతర అధికారులు, పోలీసులతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. స్క్వాడ్ రామ తులసి మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
AACF No. 129 of 2023

Between:
M/s. Sri Suryachandra Chits (P) Ltd., Regd. Office 1-4-116A/1, Main Road, Pithapuram, reptd. by Forman Cum Director L.V.Dora ...*Disputant*
AND
Katta Yedukondalu and Others ...*Opponents*

Opp. No-1: Katta Yedukondalu, S/o. Gangarao, age 58 yrs, Asst. Reserve Sub-Inspector, ID 1482, Head Quarters, DPD, Amalapuram.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 3,15,075/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 02-04-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. పై నెంబరు డిస్ప్యూట్‌లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజున అనగా **ది. 02-04-2024 ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Ordered of
Deputy Registrar of Chits
KAKINADA

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada
AACF No. 131 of 2023

Between:
M/s. Sri Suryachandra Chits (P) Ltd., Regd. Office 1-4-116A/1, Main Road, Pithapuram, reptd. by Forman Cum Director L.V.Dora ...*Disputant*
AND
Utala Peddiraju and Others ...*Opponents*

Opp. No-5: Katta Yedukondalu, S/o. Gangarao, age 58 yrs, Asst. Reserve Sub-Inspector, ID 1482, Head Quarters, DPD, Amalapuram.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 10,85,011/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 5వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 02-04-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. పై నెంబరు డిస్ప్యూట్‌లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజున అనగా **ది. 02-04-2024 ఉదయం 11.00 గం॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Ordered of
Deputy Registrar of Chits
KAKINADA

UMA EDUCATIONAL & TECHNICAL SOCIETY
COLLEGE OF SPECIAL EDUCATION
(Recognized by RCI, New Delhi, Affiliated by Adikavi Nannaya University)
Uma Manovikas Nagar, Vakalapudi, KAKINADA - 533 005.
Ph.No. 0884-2306039, 94912 20349, 94401 19828

ADMISSION INTO B.ED.SE(ID) "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. Special Education (ID) Course under Management Quota & Spot Admission for the year 2023 - 24.
College Status : Non-Minority
Intake : 30
College Vacancy Position
Category A Left over Seats (Spot) : 15 + 3 (EWS)
Category B Management Quota : 7
Eligibility : Bachelor Degree or P.G with 50% Marks for OC, 40% Marks for BC, SC, ST with or without Ed.Cet - 2023.
Photo Copies : SSC, Intermediate Marks, Degree or PG Marks Lists, O.D.s, Study Certificates and Caste Certificates, TC should be submitted to the college office by Personally between 10 A.M. to 4 P.M. on or before 03-04-2024.
- **S.P. Reddy,** Executive Director and Correspondent

గ్రామపంచాయతి కార్యాలయం, ఘంటావారిగూడెం
ఆర్.ఒ.సి. నెం. 50/2023 తేది:23-03-2024
షార్టు టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, ఘంటావారిగూడెం గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01-4-2024వ తేదీ నుండి 31-3-2025వ తేదీ వరకు వస్తు సేవలు సరఫరా కొరకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా ఈ క్రింది షెడ్యూలు నందు చూపిన ధరావతు చెల్లించి సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవచ్చును. ది. 30-03-2024 మధ్యాహ్నం 2.30 గంటల వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు ఉదయం 2.30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో పంచాయతి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన సిబ్బందిచే సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు మరియు టెండర్ షెడ్యూల్ కొరకు ఆఫీసు పనిచేయు సమయంలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా చేయవలసిన సేవలు / వస్తువులు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	పి.డబ్ల్యు.ఎస్. స్కీం మోటార్ ఆపరేటర్లు-3	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
2.	పారిశుద్ధ్య కార్మికులు (స్వీపర్లు)-8	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
3.	వీధి దీపాల ఆపరేటర్ (ఎలక్ట్రీషియన్)-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
4.	వీధి దీపాల రిపేరుదారుకు హెల్పర్-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
5.	శానిటరీ సూపర్‌వైజర్ కామ్ మేస్త్రి-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
6.	పంచాయతి పారిశుద్ధ్య చెత్త తరలింపు ట్రాక్టర్ సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
7.	పంచాయతీకి అవసరమైన ప్రజారోగ్య మందుల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
8.	ప్రజారోగ్య పనిముట్లు సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
9.	వీధి విద్యుత్ దీపాల విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
10.	రక్షిత మంచినీటి సరఫరా విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-

సం/- **పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతి, ఘంటావారిగూడెం
నల్లజర్ల మండలం

గ్రామపంచాయతి కార్యాలయం, దూబచర్ల
ఆర్.ఒ.సి. నెం. 50/2023 తేది:23-03-2024
షార్టు టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామ పంచాయతీ నందు కాంట్రాక్ట్ పద్ధతిపై ది. 01-4-2024వ తేదీ నుండి 31-3-2025వ తేదీ వరకు వస్తు సేవలు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా ఈ క్రింది షెడ్యూలు నందు చూపిన ధరావతు చెల్లించి సీల్డు టెండర్లు పంచాయతీ కార్యదర్శికి గాని, వారి అనుమతి పొందిన వారికి గాని దాఖలు చేయవచ్చును. ది. 30-03-2024 ఉదయం 11.00 గంటల వరకు టెండర్లు స్వీకరించి అదేరోజు ఉదయం 11.00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షంలో పంచాయతి కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన సిబ్బందిచే సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములు మరియు టెండర్ షెడ్యూల్ కొరకు ఆఫీసు పనిచేయు సమయంలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా చేయవలసిన సేవలు / వస్తువులు	కాలపరిమితి	చెల్లించవలసిన ధరావత్తు
1.	పి.డబ్ల్యు.ఎస్. స్కీం మోటార్ ఆపరేటర్లు-8	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
2.	పారిశుద్ధ్య కార్మికులు (స్వీపర్లు)-15	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
3.	వీధి దీపాల ఆపరేటర్ (ఎలక్ట్రీషియన్)-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
4.	వీధి దీపాల రిపేరుదారుకు హెల్పర్-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
5.	శానిటరీ సూపర్‌వైజర్ కామ్ మేస్త్రి-1	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
6.	ఫాగింగ్ మిషన్ కామ్ బ్రష్ కట్టర్ ఆపరేటర్లు-2	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	ఉచితం
7.	పంచాయతి పారిశుద్ధ్య చెత్త తరలింపు ట్రాక్టర్ సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
8.	పంచాయతీకి అవసరమైన ప్రజారోగ్య మందుల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
9.	ప్రజారోగ్య పనిముట్లు సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
10.	వీధి విద్యుత్ దీపాల విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-
11.	రక్షిత మంచినీటి సరఫరా విడిభాగాల సరఫరా	01-4-2024వ తేదీ నుండి 31-03-2025	రూ.1000/-

సం/- **పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతి, దూబచర్ల
నల్లజర్ల మండలం

మహారాజశ్రీ IX వ అదనపు జిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టులో, రాజమహేంద్రవరం
G.O.P. 86/2023

బిట్వీన్:
దొడ్డిపట్ల సత్యవతి -పిటీషనర్
మరియు
NIL -రెస్పాండెంట్

ప్రకటన

పై నెంబరు గార్డియన్ ఓ.పి. గ్రంథము నందు పిటీషనరు వారి మనుమరాలు అయిన (కుమారుడి కూతురు) దొడ్డిపట్ల దర్శిని తరఫున గార్డియన్‌గా నియమించమని కోరుతూ పైన తెల్పిన కోర్టులో పిటిషన్‌ను దఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో ఎవరికైనను ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 03-04-2024వ తేదీ ఉదయం 10.30 గం॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై తమ యొక్క ఆక్షేపణలను తెలువవలెనని ఈ జనరల్ పబ్లికేషన్ ద్వారా యావన్మందికి తెలియచేయడమైనది.

పి.అప్పారావు, అడ్వకేట్
రాజమహేంద్రవరం
సెల్: 9866128918

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 80/2018, E.P. 65/2017
O.S. 305/2008

Between:
పిటీషనరు/ DHr:
కొనిజేటి నాగమణి, W/o. వెంకట సుబ్బారావు, స్త్రీ, హౌస్ వైఫ్, డో.నెం. 7-1-87, గణపతి సెంటర్, సా॥ నిడదవోలు, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.
Vs
రెస్పాండెంట్లు/ JDrs:
1) గుంటూరు సామ్రాజ్యం (died)
2) గుంటూరు సత్యనారాయణరెడ్డి
3) గుంటూరు శ్రీనివాసులు రెడ్డి
4) గుంటూరు తిరుమలరెడ్డి
...*Respondents/ Proposed LRs of Deceased Sole Respondent*

4వ రెస్పాండెంటు: గుంటూరు తిరుమలరెడ్డి, S/o. సత్యనారాయణరెడ్డి, ప్రైవేటు ఎంప్లాయి, కుమ్మలవీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు పిటిషనులో చనిపోయిన 1వ రెస్పాండెంటు స్థానే ఆమె వారసులుగా 4వ రెస్పాండెంటుకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను 4వ రెస్పాండెంటు నోటీసు తీసుకొని ఉండలేదు. కాబట్టి పై నెంబరు పిటిషనులో 4వ రెస్పాండెంటుకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్నను శ్రీ కోర్టు వారి ఎదుట **ది. 04-4-2024వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున పిటిషను తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

ఎస్.సుబ్బారావు
కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
ది.23-3-2024 సెల్:9492917811